క్లుప్తంగా

జగనన్న ప్రభుత్వంలో రైతులకు పెద్ద పీట

గుడ్లవల్లేరు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తున్నారని వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు అన్నారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. దళారులు లేనటువంటి ధాన్యం కొనుగోలు వ్యవస్థను పూర్తి మద్దతు ధరతో జగనన్న హయాంలోనే రైతులు చూస్తున్నారన్నారు. వైఎస్సార్ రైతు భరోసాతో పాటు ఆర్బీకేల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలను సకాలంలో అందించి జగనన్నది రైతు ప్రభుత్వంగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, ఏఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ విషయాన్ని శుక్రవారం ట్రాన్స్‌కో డీఈ టి.రామకృష్ణ, ఏఈ పి.సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొతవరం విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్‌కు సంబంధించి ఈ విద్యుత్ కోతను విధిస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

గుడివాడటౌన్: రెండవ శనివారం సబ్‌స్టేషన్, విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా పట్టణ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలలో ఇది వర్తిస్తుందని అన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా కోరారు.

ఉల్లాసంగా...ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కాలేజీలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఉల్లాసంగా....ఉత్సాహంగా నిర్వహించారు. జూనియర్స్‌కు సీనియర్స్ తమ స్నేహ హస్తాన్ని అందించి ఆహ్లాద వాతావరణం నెలకొల్పేందుకు సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు సినీ పాటలకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్‌కే అమీనాబీ, డాక్టర్ బి.మోహన్‌గాంధీ, డాక్టర్ టి.బాలకృష్ణ, బి.సత్యశ్రీ, డాక్టర్ టి.ప్రశాంతి, టి.శ్రావణి, ఎం.చందన తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

గుడివాడటౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ పాలిటెక్నిక్ కళాశాలలో వేములపల్లి కోదండరామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడకు చెందిన ఆంధ్ర హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో దంత పరీక్షలు, డయాబెటిక్, హైపర్ టెన్షన్, గుండె, కిడ్నీ తదితర వ్యాధులకు సంబంధించి ఉచితంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 60 మందికి పైబడి టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నాగరత్న, ప్రిన్సిపాల్ ఎం.నాగు, డాక్టర్ అచ్యుతబాబు, కళాశాల కరస్పాండెంట్ కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు ఏఎస్‌ఐగా రమేష్



తోట్లవల్లూరు: తోట్లవల్లూరు ఏఎస్‌ఐగా ఆర్.రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పమిడిముక్కల పోలీస్‌స్టేషన్లో రైటర్‌గా పనిచేస్తున్న ఆయనకు ఏఎస్‌ఐగా ఉద్యోగోన్నతి లభించింది. దీంతో ఆయన పమిడిముక్కల సీఐ కిషోర్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని స్థానిక స్టేషన్లో ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్‌ను పలువురు పోలీసు సిబ్బంది అభినందించారు.

యువకుల రక్తదానం

గుడివాడటౌన్: షహీద్ భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ యూత్ సభ్యులు రక్తదానం చేసినట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శస్త్రచికిత్స కోసం చేరిన బి.స్రవంతికి రక్తం అవసరం కాగా యూత్ సభ్యుడు ఎండీ రహ్మద్ బాషా భాయ్, మరో మహిళ వి.దుర్గా భవానికి రక్తం అవసరం కాగా నరేంద్రకుమార్, నాగులు, మరొక యూత్ సభ్యుడు రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆ పథకాలపై గుజరాత్ అధికారుల ఆరా!

పెదన: పెదన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గుజరాత్‌కు చెందిన అధికారులు శుక్రవారం పరిశీలించారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ అజయ్ పరాక్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బృంగరాజ్ త్రివేదిలు పెదన పీహెచ్‌సీలో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్, టెలి మెడిసిన్ పథకాల అమలు తీరును పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రవేశపెట్టిన ఈ రెండు పథకాలను ఆంధ్రలో అమలయ్యే విధానాన్ని పరిశీలించేందుకు వచ్చినట్లు వారు పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి తెలిపారు.

పెదపూడిలో మార్మోగిన శ్రీరామ నామస్మరణ

కనులపండువగా పునర్ నిర్మాణ ప్రతిష్ఠా మహోత్సవం



పెదపూడిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరైన భక్తులు

పెదపూడి(మొవ్వ): మొవ్వ మండలం పెదపూడిలో పునర్ నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల, గణపతి సమేత చంద్రమ్మ అమ్మవార్ల, ధ్వజ, యంత్ర, స్థిర ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం కనులపండువగా సాగింది. శ్రీ గుండెపూడ నాగరాజశేఖర శర్మ బ్రహ్మత్వంలో మండప దేవతా పూజలు, గర్తన్యాసము, బీజన్యాసము, ధాతున్యాసము, రత్నన్యాసము, యంత్రస్థాపన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విగ్రహ స్థాపన, కళాన్యాసము, నేత్రోన్మీలనము, ధేను దర్శనము, కుంభపోయుట, శాంతి కల్యాణం, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మండలంలోని నలుమూలల నుంచి వందలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు చేసిన శ్రీరామ నామస్మరణలతో పెదపూడి గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమాల్లో పామర్రు శాసన సభ్యుడు కైలే అనిల్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఉప్పాల రాము దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. పామర్రు సీఐ ఎన్.వెంకట నారాయణ ఆధ్వర్యంలో పామర్రు, పెదపారుపూడి ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కైలే, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాము దంపతులు

విద్యతోనే జీవితంలో ఉన్నతి

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక



వాలీబాల్ కిట్‌లను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

మొవ్వ: విద్యతోనే యువతకు జీవితంలో ఉన్నతి లభిస్తుందని, విద్యార్థి దశలో కష్టపడితే భవిష్యత్తు బాగుంటుందని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు.మండల కేంద్రం మొవ్వ గ్రామంలోని వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో భూమి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ చేతుల మీదుగా 50 గ్రామాలకు చెందిన యువతకు వాలీబాల్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ యువత జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్షసాధనకు కృషి చేసి ఉన్నతులుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు ఉప్పాల రాము, భూమి ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు జుజ్జువరపు వాసు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కె.రాంబాబు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నడకుదురు రాజేంద్ర, పమిడిముక్కల వైస్ ఎంపీపీ కొడమంచలి మహేష్, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ల ఆకస్మిక తనిఖీ



వీరంకిలాకులో మాట్లాడుతున్న విద్యుత్ విజిలెన్స్ ఈఈ వెంకటేశ్వర్లు

పమిడిముక్కల: విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వెంకటేశ్వర్లు తెలియజేశారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా శుక్రవారం విద్యుత్ మీటర్ల ఆకస్మిక తనిఖీ జరిగింది. 30 బృందాలుగా ఏర్పడిన ట్రాన్స్‌కో సిబ్బంది 2123 గృహ సర్వీసులు, 98 వాణిజ్య సర్వీసులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో అదనపు లోడు వినియోగిస్తున్న 130 సర్వీసులకు రూ.4.39 లక్షల అపరాధ రుసుంను అధికారులు విధించారు. ఈ తనిఖీలలో ఆపరేషన్ ఈఈ భాస్కరరావు, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సుందర రావు, మచిలీపట్నం డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు కలిదిండిలో ఉచిత పిల్లల ఆరోగ్య శిబిరం

కై కలూరు(కలిదిండి): పిన్నమనేని కోటేశ్వర రావు ఎడ్యుకేషన్,మెడికల్ ట్రస్టు ఆధ్వర్యంలో కలిదిండి జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద ఆదివారం ఉదయం 9 గంటలకు పిల్లలకు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుడివాడకు చెందిన ఉమ, విజయవాడకు చెందిన అంకుర, రెయిన్‌బో పిల్లల ఆస్పత్రులకు చెందిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తారని పేర్కొన్నారు. కలిదిండి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి వితరణ

గుడివాడటౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో ఉన్న శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి భక్తులు వితరణ అందజేసినట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన మారం సోమశంకరరావు-లక్ష్మీ భ్రమరాంబ దంపతులు రూ.10,116, బత్తుల బసవ రత్నం జ్ఞాపకార్థం కుమారుడు కృష్ణమోహన్ రూ.5 వేలు వితరణ అందజేశారన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు, సభ్యులు జోగా సూర్యప్రకాశ రావు, టీఎస్‌వీ సాంబశివరావు, జె.శ్రీనివాస రావు, పీఎల్‌వీ సుబ్రహ్మణ్యం, ఆర్.శ్రీనివాస రావు, ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు సమక్షంలో ఈ వితరణ అందజేసినట్లు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్
- పల్లెవాడలో గడపగడపకూ మన ప్రభుత్వం



పల్లెవాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. సర్పంచ్ దుట్టా మణి, ఎంపీటీసీ సభ్యుడు బంటుమిల్లి సాధుకొండయ్య ఆధ్వర్యంలో పల్లెవాడ గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చినరామవరం, పల్లెవాడ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధితో రూపొందించిన బ్రోచర్లను ఆయా కుటుంబాలకు ఎమ్మెల్యే అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో ఆయా గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని డీఎన్నార్ అన్నారు. గ్రామాల్లో చదువుకున్న వ్యక్తులకు ఆయా సచివాలయాల్లోనే ఉద్యోగాలు కల్పించిన సీఎంకు అందరూ కృతజ్ఞతగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గాన్ని జిల్లాలోనే ముందు వరసలో నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో కైకలూరు ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, ఉపసర్పంచ్ తోట జగన్మోహనరావు, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, నాయకులు దుట్టా మోహన్, యాళ్ల రమేష్, మత్తి బసవశంకరరావు, భాష్యం కిషోర్, బొబ్బిలి రత్తయ్యనాయుడు, గూడపాటి అంజయ్య, బండ్రెడ్డి కుటుంబరావు, సలాది వెంకన్న, బలే నాగరాజు, ముంగర గోపాలకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన



కైకలూరులో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పిస్తున్న సీఐ నాగరాజు

కైకలూరు: మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందని పట్టణ సీఐ ఎంవీఎస్ నాగరాజు అన్నారు. స్థానిక జూనియర్ కాలేజీ వద్ద జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాలతో మాదక ద్రవ్యాలను అరికడదాం అనే నినాదాలతో ఉన్న బోర్డులను శుక్రవారం ఏర్పాటు చేశారు. జూనియర్ కాలేజీ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగించారు. గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు బిడ్డల మానసిక పరిస్థితిని తరచూ గమనించాలన్నారు. కాలేజీ విద్యార్థులు వీటి విక్రయాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఏపీ దేశానికే ఆదర్శం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామదుర్గాప్రసాద్

మండవల్లి: దేశానికే ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అగస్తి ఆదివిష్ణు, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు యేసోబురాజు, పీఆర్ ఏఈ జె.ఫణివెంకట్, నీటిపారుదల శాఖ ఏఈఈ వీవీ కృష్ణారావు, విస్తరణాధికారి ఎస్‌వీ రాధిక, ఎంఈఓ కె.నరేష్‌కుమార్, ఏఓ ఎస్‌కే జరీనా, హౌసింగ్ ఏఈ వీవీ శేఖర్, మెడికల్ ఆఫీసర్ ఎం.అనీల పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదుకాకుంటే ఈకేవైసీ చేయించుకోవాలి



వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ వెంకటమణి

మండవల్లి: మినుము పంటను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోని రైతులు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు జి.వెంకటమణి తెలిపారు. స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల అంశాలపై సభ్యులతో చర్చించారు. మండల బోర్డు చైర్‌పర్సన్ జంగం వరలక్ష్మి, మండల వ్యవసాయాధికారి షేక్‌జరీనా పాల్గొన్నారు.

పల్లెవాడలో పీఏసీఎస్ భవనం ప్రారంభం

కై కలూరు: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. పల్లెవాడ గ్రామంలో నూతన పీఏసీఎస్ భవనాన్ని అధ్యక్షుడు గంగుల అశోక్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు నియోజకవర్గంలో పలు పీఏసీఎస్ భవన నిర్మాణాల్లో సహకరించారని డీఎన్నార్ చెప్పారు. వేగంగా భవనాన్ని నిర్మించిన పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుట్టా మణి, పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు మత్తి సామ్రాజ్యలక్ష్మి, యాళ్ల ప్రకాశరావు, ఎంపీటీసీ సభ్యుడు బంటుమిల్లి సాధుకొండయ్య, స్థానిక బ్యాంకు మేనేజరు స్తోత్రరాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, గ్రామ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు

లింగాల(మండవల్లి): మండలంలోని లింగాలలో మరణించిన పీఏసీఎస్ సభ్యుడు ఉడత పరాంకుశ రావు కుటుంబసభ్యులకు శుక్రవారం మట్టి ఖర్చులకు రూ.10 వేలు సొసైటీ ప్రతినిధులు అందజేశారు. సొసైటీ చైర్‌పర్సన్ జి.రామ్మోహనరావు, సిబ్బంది కలిసి ఈ మొత్తం అందించారు.

ఉచిత దంత వైద్య శిబిరం



దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గుడివాడటౌన్: నందివాడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో శుక్రవారం మెగా ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 150 మంది విద్యార్థులకు, 65 మంది స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు పేస్ట్, బ్రష్‌లు ఉచితంగా ఇవ్వడంతో పాటు సాధారణ రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సింగాల రాధాకృష్ణ మాట్లాడుతూ తుమ్మలపల్లి గ్రామానికి గూడపాటి కుటుంబసభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. గూడపాటి అంజేశ్వరరావు జ్ఞాపకార్థం గత మూడు సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు గూడపాటి వెంకటేశ్వరరావు, ఇ.రత్న ప్రసాదు, కె.చినబాబు, సాంబయ్య, డాక్టర్ లీలాకృష్ణ, డాక్టర్ కోయ శ్రీకాంత్, డాక్టర్ నాయుడు, డాక్టర్ అజయ్ బెనర్జీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- అలీనఖీపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



అలీనఖీపాలెంలో మహిళకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ ఇచ్చి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కైలే

పమిడిముక్కల: అన్ని వర్గాల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని అలీనఖీపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజైన శుక్రవారం కూడా కొనసాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించటంతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకోవటంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా...

ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ తెలియజేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం, రోడ్ల అభివృద్ధిని చిత్త శుద్ధితో నిర్వహిస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, ఎంపీడీఓ సుధాప్రవీణ్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా దియనత్ ఆలీ, మండల పార్టీ కన్వీనర్ యలమంచిలి గణేష్, రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంభపు రాంబాబు, ఎంపీటీసీ మీర్జా సజ్జద్ ఆలీ, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, అబ్దుల్ అజీజ్, కుమేల్, కొణతం శివరామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఆటల పోటీలు



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న నిర్వాహకులు

గుడివాడటౌన్: స్థానిక ఎస్‌పీఎస్ హైస్కూల్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ కృష్ణాజిల్లా విభాగం ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ శుక్రవారం ప్రారంభమయ్యాయి. బాలురు, బాలికల విభాగాలలో ఖో-ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్టు నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి సుంకర రాము తెలిపారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని, విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. శుక్రవారం జరిగిన 100 మీటర్ల సీనియర్ పరుగు పోటీల్లో బాలుర విభాగంలో వై.ప్రదీప్, టి.నవీన్, వి.అభిషేక్, బాలికల విభాగంలో ఎ.దేవి, ఎస్‌కే షర్మిల, కె.స్రవంతి, జూనియర్స్ విభాగంలో బాలుర విభాగంలో కరుణ, ఆశాకిరణ్, కేసర, బాలికలు బి.మేఘన, కె.సౌమ్య, వై.లాస్యశ్రీ, లెమన్ అండ్ స్పూన్ విభాగంలో ఎ.దేవి, ఎస్‌కే షర్మిల, ప్రవల్లిక ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటింగ్ సభ్యుడు ఎం.వినోద్‌కుమార్, పీఈటీలు మడకా ప్రసాదు, కె.అనూరాధ, సీనియర్ క్రీడాకారులు ఎ.కుమారి, ఎ.భరత్, జి.గణేష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సహకార బ్యాంకులు



కళాజాత నిర్వహిస్తున్న కళాకారులు

గుడివాడటౌన్(నందివాడ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సహకార కేంద్ర బ్యాంకులు రైతులకు అండగా ఉంటున్నాయని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకుల లిమిటెడ్ గుడివాడ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. నందివాడ మండలం తమిరిశ గ్రామంలో కళాభారతి బిళ్లపాడు కళాకారుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.శ్యామ్ మనోహర్, జిల్లా చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ఆదేశాల మేరకు బ్యాంకు అందిస్తున్న సేవలను గ్రామాల్లో వివరిస్తున్నామన్నారు. ప్రత్యేకించి వ్యవసాయ రుణాలు, ప్రధాన మంత్రి జీవనజ్యోతి, సురక్ష , బీమాయోజన, నగదు రహిత లావాదేవీలు, సైబర్ నేరాలపై అప్రమత్తత తదితర అంశాలపై గ్రామీణ రైతులకు ఈ జాతా ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తమిరిశ సొసైటీ పాలకవర్గ సభ్యులు, కళాకారులు ఎం.శేఖర్‌బాబు, తిరుపతి కుమార్, వి.రమేష్, వై.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు రహిత సమాజాన్ని నిర్మిద్దాం



వల్లూరుపాలెంలో అవగాహన కలిగిస్తున్న శ్రీనివాసరావు

తోట్లవల్లూరు: కుష్ఠు రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పెనమలూరు డీపీఎంఓ డి.శ్రీనివాసరావు అన్నారు. స్పర్శ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాలలో శుక్రవారం కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, చర్మం, చెవి తమ్మెలపై బుడిపెలు ఉండటం కుష్ఠు వ్యాధి ప్రాథమిక లక్షణాలని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్న వారు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తగిన పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌ఈఓ మాణిక్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో అన్నసమారాధన

ముదినేపల్లి రూరల్ : స్థానిక కారంమిల్లు వీధి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి 20వ కల్యాణ మహోత్సవాలు శుక్రవారం ముగిశాయి. దీంతో ఆలయం వద్ద భారీ అన్నసమారాధన ఏర్పాటుచేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఈ సమారాధనను ప్రారంభించగా, 1500 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్టు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాచూరి రాధా, వైఎస్సార్‌సీపీ నాయకులు శీలం రామకృష్ణ, రాచూరి గణేష్, దివి సతీష్ తదితరులు పాల్గొన్నారు.